



# వై.రాంబాబు ఉగాది కథ



# కాకబలి

"కావు కావు" అంది బొంతకాకి.

"కావు కావు" అంది పాలకాకి.

బొంతకాకి ఠీవిగా జామిచెట్టు కొమ్మకు ముక్కు ముడు-నాలుగుసార్లు అటూ యిటూ రాసి, "ఏవిటోయ్ సంగతేవిటి?" అనడిగింది సొంతతభాషలో

మరోకొమ్మ మీద అప్పుడే రెండుకాళ్ళూవేసి, "చిదానందరావు చచ్చిపోయాడు తెలుసా?" అంటూ సమాచారం తన సహజధోరణిలో తెలిపింది పాలకాకి.

"అయ్యో పాపం!" అంది బొంతకాకి.

"హార్ట్ ఎటాక్ అని డాక్టర్ చెప్పాట్ట!" అంది అప్పుడే అటుగా వచ్చిన కొంకణ కాకి.

అటింకా పెద్ద ఫోజుగా గాలిలో తిరుగుతూనే ఉంది.

ఏదో చెబుదామని నోరు విప్పిన పాలకాకి "కావు కావు" అని గొణుక్కుంది.

"మా దేళ్ళు కూడా పూర్తిగా బతకలేరు- మనుష్యులకెంతగర్వమో!" అంటూ వ్యాఖ్యానించింది బొంతకాకి.

"ఇవాళ జీవుడికి భోజనం పెడతారట! మనమంతా వెళ్లాలిగా!" అంది పాలకాకి.

"మరే-బొట్టెట్టి పిలుస్తారుండండి" అని, తను ఒకొమ్మ మీద వాలింది కొంకణ కాకి.

"మనల్ని పిలిచేదెవరు? పిలవని పేరంటమే గదా మన లక్షణం" అంది పాలకాకి.

"అయినా-చచ్చినవాళ్లకి ఈ మనుష్యులు భోజనాలు పెడతారేమిట్రా?" అనడిగింది బొంతకాకి.

"కొంచవయ్యంచుతావు-అలా అడక్కు. కాకులకు ఆరకంగానైనా ఇంత తిండి పెడుతున్నారు. మామూలుగా అయితే మెతుక్కూడా విదపని పిదపగాళ్ళు-" అంటూ వ్యాఖ్యనించిది కొంకణకాకి

వాళ్లవరస చూసి పాలకాకికి ఒళ్ళు మండింది.

"అదిసరేగాని-మీరివ్వాళ అన్నం ముట్టుకోవొద్దని ఆంక్షలేవీ పెట్టడానికి వీల్లేదు వెళుతూనే నేను ఇంత కెరడు ఎగరేసు పోతాను" అని ప్రకటించింది పాలకాకి.

"అపప్పుతేం ఉడకవు. కాస్సేపు వాళ్లని ఏడిపించకపోతే-అన్నం ముట్టే ఆ ఏం బావుంటుంది?" అనేసి, కావు కావుమని నవ్వింది కొంకణకాకి.

"మాబాగా చెప్పావు. కాస్త ఆలస్యం చేస్తే ఏదో లోపం జరిగిందనీ, జీవుడికేదో కోరికుందనీ విసుక్కు చస్తారు-మనం కాస్సేపు హాయిగా నవ్వుకోవొచ్చు" బొంతకాకి సమర్థించింది.

"మీ బూర్జువా బుద్ధులు వెయ్యేళ్ళైనా ఇంతే!" సగం ప్రకాశంగా ఒక విసురు విసిరింది పాలకాకి, కొరగా చూస్తూ.

ఈలోగా గాలిదుమారంలావొచ్చింది విష్ణుకాకి.

"ఏవిటయ్యా మీ చర్చలు" అంటూ ప్రశ్నించింది వొస్తూనే,

అవి మిడుతూ మిడుతూ చూశాయిగాని ససేమిరా సమాధానం చెప్ప లేదు.

"మనవాళ్ళంతా అక్కడచేరారు. మీరు కూడా వస్తే-" అనడం తరువాయి కాకులు బయలుదేరాయి.

చిదానందరావింటిదగ్గర అప్పటి కప్పుడే విస్తట్లో అన్నీ అమర్చి, కొంచెం ఎత్తైన స్థలంలో ఉంచారు. చుట్టూ పది పన్నెండుకాకులు అన్నం ముట్టే అవకాశం కోసం ఎదురుచూస్తున్నాయి. వీళ్లుకూడా అక్కడికి చేరారు.

ఎండ ఎర్రగా మండిపోతుంది. మండువాలోగిలి వెనకవైపున నీడలో బంధుకోటి నిలబడి చూస్తున్నారు దొడ్లో



పిచ్చిగా పెరిగిన మొక్కలు, గడ్డి ఏవో పొదులు, ఓ మూల ఆకులు వాలిన కొబ్బరిచెట్టూ-విషాదం నిశబ్దంగా. గడ్డకట్టింది.

బొంతకాకి అలా విస్తరి ఎదుగా రెండు పర్యాయాలు చక్కర్లు కొట్టి - పద్ధాలేమిటో పరిశీలించింది.

తెల్లని అన్నం, చుట్టూ కూరలూ కొంచెం పెరుగు, ఆవకాయముక్కా-

ఈలోగా ఎవరో ఓ సిగరెట్టూ, అగ్గిపెట్టె కూడా విస్తరి పక్కగా పెడ తూంటే, విష్ణుకాకి ఫక్కున నవ్వింది.

"చిదానందరావుకు పిల్లలెంత మందిరా? అనడిగింది ఓ ముసలికాకి, పక్కనే ఉన్న కొత్తగా పెళ్ళైన కాకిక కని.

"ఇన్నిరోజుల్నించి చూస్తున్నావు- ఆమాత్రం తెలీదా?" అన్నట్టు చూసి, కావుమని మూలిగి, "నలుగురు కొడుకులు- ఓ అమ్మాయీ" అంటూ గునగునలాడింది.

క్షణాలు గడుస్తున్నాయి గాని- కాకులు అన్నం ముట్టలేదు. ఒళ్ళంతా ముడతలుపడి, అడుగుతీసి అడు యలేని ఓ వృద్ధుడేదో గొణిగాడు. ఎవరో ఓ బ్రాందీ బాటిలు తెచ్చి అరటాకు పక్కన ఉంచి వెళ్లారు

కాకులింకా అన్నం ముట్టలేదు.

"హెూరివీళ్ల అసాధ్యం గూలా! పేకముక్కలు కూడా పట్టుకొస్తున్నారురా! "అని కూసింది ఓ పిల్లకాకి కొంచెం దూరంగా కూర్చుని, ఎర్రని నోరుమూస్తూ తెరుస్తూ- వచ్చీరాని కావు కావులో. "అరటిపండంటే చిదా కిష్టంరా" అని అరిచిందో కాకి ఆకులో అరటిపండు కూడా పెట్టారు.

చిదానందరావు భార్య అంత విచారంలోనూ తన సహజ సౌందర్యంతో చూడముచ్చటగా ఉందని కొంకణకాకి వ్యాఖ్యానించింది. అందమైన తన ముక్కును మాటిమాటికి చీదుతూ-"నా దేవుడో!" అని ఆమె శోకాలు పెడుతోంది. జనానికి తన మనస్సులో బాధని స్పష్టం చేయడానికి ఏవేవో అంటూ ఆమె రాగాలు తీస్తోంది.

ఎంతకూ కాకులు ముట్టకపోడంతో పెద్దకొడుకు తన బోడిగుండుమీదున్న పిలకో సారి తడుముకుని, కొంచెం ముందుకు వచ్చి-

"మాలో ఏమైనా లోపాలుంటే క్షమించు. అమ్మని దేవతలా చూసుగుంటాం. నువ్వు వెంటనే అన్నం ముట్టుగో" అంటూ రెండుచేతులూ జోడించాడు. ఆ తరువాత నీడలోకి జేరి, అన్నం విస్తరిని కాకులు ముట్టుకున్నయో లేదోనని ఆశగా చూశాడు. అతనోసారి కోపంవచ్చి అమ్మనీ, నాన్ననీ చావబాదిన సంగతి తెలిసినవాళ్లు ఎవరూ చూడకుండా నవ్వుకున్నారు.

చిదానందరావు పాపం! ఎనభై నిండకుండానే గుటుక్కుమన్నాడు. ఎవరి చేతా ఏమీ చేయించుకోకపోయినా, రిటైరయ్యాక నిత్యఖర్చులకోసం నానా యాతనా పడ్డాడు. కలిగున్నయిల్లే అయినా, చేతిలో ఎందున్నా మందుకు సరిపోదని తెలిసిన కొడుకులూ, భార్యా చివరిదశలో అతనికేమీ అందనివ్వలేదు.

నలభై నాలుగోఏట భార్య పోయినప్పుడు పోయుంటే ఇన్ని బాధలు లేకపోను గదా అని చిదానందరావు తరచూ అనుకుంటూండేవాడు. అందరూ బలవంతపెడితే అతనా తరువాత తనకంటె ముప్పై అయిదేళ్ల చిన్నదాన్ని రెండో పెళ్లి చేసుగున్నాడు. పూటకు గతిలేని ఇంటినుంచి వచ్చిన అనూరాధ ముసలాడి మీద కోపంతో కక్ష తీర్చుకోడానికి చూసిందే తప్ప. ఏనాడూ చిదానందరావును సుఖపెట్టలేదు.

కాకులు తమలో తాము ముచ్చటించుకుంటూ చిదానందరావు జీవిత చరిత్రను తెలిసి వాటికి వివరిస్తున్నాయే తప్ప, ఒక్కటీ విస్తరి జోలికి రాలేదు.

అనూరాధ తలచుకు తలచుకు రాగాలు తీస్తూనే ఉంది. పిల్లా పీచూ లేని తాను ఇంక ఎవరికోసం బతకాలని ఏడుస్తోంది.

"అన్ని తంతులూ చక్కగా జరిపిస్తాం. ఏలోటూ రానీయం" అని రెండోకొడుకు దండం పెట్టుగున్నాడు.

"మేమంతా అయికమత్యంగా ఉండి, ఆస్తి తగలేయకుండా, నీపేరు నిలబెడతా" అని మనసులో అనుకుని, ఓ నమస్కారం పడేశాడు మూడోకొడుకు.

చిదానందానికింకా నాలుగు కాలాలపాటు బతకాలని ఉందనీ, గుర్రప్పందాలపై అతనికి కసితీరలేదనీ ఒక మూలగా ఒదిగి కూర్చున్న వసంతరాయలు వ్యాఖ్యానించడం అందరికీ వినిపించిది.

"వీళ్లు చచ్చి, బతికున్న వాళ్లని చంపుతారు-వెధవ అపేక్షలూ-వెధవ అనురాగాలని-" అంటూ గొణుక్కుంది ఓ సోమిదేవమ్మ గడపనానుకు నిలబడి.

నాలుగోవాడు నలుగురూ చెప్పగా కోపంగా వచ్చి దండం పెట్టాడు.

ఈలోగా ఆయింటి ఆడబడుచు - వయస్సు ఇరవై రెండేళ్లయినా ఒళ్ళు మోయలేనంత ఊరి, ఆయాసపడుతూ ముందుకొచ్చి, తనవంతుగా నమస్కారం పెట్టింది.

"నువ్వన్నం ముట్టుకోపోతే నలుగురూ నాలుగు రకాలుగా అంటారు. మేం తలెత్తుకు తిరగలేం." అనుకుంటూ భోరుమని ఏడ్చేసింది. ముక్కు



ఎగబిలుస్తూ, మరీమరీ దం ాలు పెట్టింది. తనంటే చచ్చినాయనకు చ ్వంత ప్రేమని నలుగురూ చెప్పుకోడానికి వీలుగా కాకి అన్నం ముట్టుకోవాలని సుం ౦రి ఆశ.

కాలం కరుగుతో ది-అందరికి ఆకలి పెరుగుతోంది. ఆకుచుట్టూ కాకులున్నాయి గాని, ఏ ఒక్క టీ ముందుకు రాదు.

అప్పటికి నలభై కా ులు చేరాయి. నీతలో చేరిన జనం కంటె కా ులె అధికంగా ఉన్నాయి. అన్నం ుటుకోవడం విషయంలో వాటిలో చర్చ ు ప్రారంభ మైనట్టుంది. వాటి ము ాల్లో కోపం, పరస్పరం ద్వేషం స్పష్టంగా క పిస్తున్నాయి.

ఆదశలో అనూరా గుడ్లనీరు కుక్కుకుంటూ పడుతూలేస ముందుకు వచ్చింది. ఆమెకళ్లలో ఏమాత్ర ం పశ్చాత్తాపం కనిపించకపోయినా, తిరగ ుడేస్వభావం తిరుగుముఖంపట్టినట్టు బొంతకాకికి కనిపించింది.

"బతికున్నన్నాళ్లూ కా ్పుకు తింది. మొగుడంటే గౌరవం లేకపో యింది. తన తప్పేమీలేనట్టు తయారైంది - " అని అది ప్రక్కనున్న పడుచుకాకితో అ ది.

వేడుక చూస్తున్న కాకులు మనుషుల గురించి చిత్రంగా వ్యాఖ్యానాలు చేసుకోడం చుట్టూ నిలబడ న్న వాళ్ళకి మాత్రం రవంతకూడా తెలీడం దు.

జరిగిందంతా వ రిచిపోయి, కుటుంబ గౌరవం ాపాడమని యజమానురాలు మనస లో ఎంత వేడుకున్నా ప్రయోజనం క ిపించలేదు. పక్షులన్నీ కళ్ళు విప్పి చూస్తు న్నాయి గాని, ఒక్కటీ ముందుకురాలేదు.

ఆ యింట పౌరోహిత్యం చేసే 'రాముడు' చటుక్కున ముందు వచ్చాడు. అతను ఆజానుబాహువు. వయసు చిన్నదైనా అతని ముఖంలో ర్చస్సుంది. నడకలో వేగం, ముఖంలో ఆందోళన ఉన్నాయి.

"బాబూ! జరిగిందేమె జరిగింది. నాతప్పుకాయాలి. ఇకపై నే నాడూ మీ 'ఆవిడను కన్నెత్తి చూడను. పొరబాటున కూడా ఆమెపై చేయివేయన " అంటూ రెండు చెంపలూ కొట్టుగు చేతులు జోడించాడు.

మాటలు మనుష్యులకు వినిపించక పోయినా, కాకులకు ఇంచక్కా అర్థ మయ్యాయి. వాటి ముఖాల్లో ఎంత సంతోషమో! తంతంతా గమనిస్తూ, దూరంగాకూచున్న వృద్ధకాకి పెద్ద ఈల వేసింది. కాకులు రెక్కలు రెపరెపలాడించాయి.

## తియ్యన

### స్నేహం

పవల రేయికి నడుమ వెలిగే
సంధ్య ఎంతో అందమైనది
కనులబొమలకు నడుమ నిలిచే
కుంకుమెంతో పవిత్రమైనది
ఆకు ఆకుకు మధ్య కదిలే
వెన్నెలెంతో చిత్రమైనది
పూలరేకుల నడుమ చేర
భ్రమరమెంతో చక్కనైనది
మనసు మనసును కలిపి పెరిగే
ప్రేమ ఎంతో మధురమైనది
మంచి మాటల నడుమ కలిసే
స్నేహమెంతో తీయనైనది

—ఉమాదేవి

"పదండర్రా! ఇంక ఆలశ్య మేవిటి?" అని అరిచింది ముసలికాకి.

"ఆట అయిపోయినట్లేనా?" అని కూసింది పిల్లకాకి.

"మనిషి చస్తే ఏమౌతాడో తెలీని వాళ్ళని మరింత ఏడిపిస్తే బావుండదు" అంది కొంకణ కాకి.

"బతికుండగా పట్టించుకోరు - భ మాత్రం సకల మర్యాదలూ చేస్తారు" మ కాకి విమర్శ.

"అది చచ్చిన వాళ్లపై ప్రేమన కోకు - నలుగురికీ భయపడి -" కావుకా మంది కంచర కాకి.

చర్చలూ, విమర్శలూ జోరయ్యాయి వ్యాఖ్యానాలు వినడం యిష్టంలేని పొలకా నోటినిండా ఇంత అన్నం పెళ్ల కబళించ పోయింది. అదిచూసి మిగతావాటికి కోప వచ్చింది.

కాస్సేపు ఆటపట్టిస్తే ఇంకా ఏ రహస్యాలు వినిపిస్తాయే అని ఎదురుచూస కూచున్న కొన్నిటకి నిరాశ కలిగింది. ప్ర భంగం అయింది కదాని, కాకులన్నీ ఒ దానిని మించి మరొకటి ఆకుమీద దా చేశాయి. చూస్తూ ఉన్న కొందరి కళ్లల సంతృప్తి కదిలింది.

"రాముడు గొప్ప పవిత్రమైన మనిషి. పౌరోహిత్యం చేసేవాడు శపిస్తే ప్రపంచం నిలిచిపోతుందని నిరూపించాడు' అని ఒకరు -

'చిదానందం నిర్ఘోంగా గొప్ప లెక్కల మనిషి. పరీక్ష చేసిగాని పక్షిని ముట్టనీ లేదు" అని మరొకరు -

"ఏమో అనుకుంటాంగాని - పెద్దలు ఎంతో ఆలోచించిగానీ ఇటువంటి నియమాలు పెట్టరు. గొప్ప మహత్తుంది సుమా ఇందులో" అని ఇంకొకరు ఇలా తలొహారు ఊసులాడుతూ, వ్యాఖ్యానిస్తూ తిండికి ఎగబడ్డారు.

